క్లుప్తంగా

గడపగడపకు బీజేపీ



కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకుడు రవికుమార్‌యాదవ్

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో బీజేపీ రాష్ట్ర నాయకుడు రవికుమార్‌యాదవ్ గడప గడపకు బీజేపీ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమం జిల్లా ఉపాధ్యక్షుడు రామరాజు, నరేందర్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, రవీందర్‌రావు, అరుణ్‌కుమార్, నర్సింగ్‌యాదవ్, నరసింహాచారి, సీతారామరాజు, రఘు, అనితల ఆధ్వర్యంలో ఆదివారం కొనసాగింది. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ.. డివిజన్‌లో చేసిన అభివృద్ధి గోరంత అయితే గొప్పలు చెప్పుకోవడంలో కొండంత అన్నట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేసి అడుగడుగునా రాష్ట్ర ప్రభుత్వాన్ని, స్థానిక ఎమ్మెల్యేను ప్రశ్నిస్తుంటే వారికి సమాధానం చెప్పే ఓపిక లేక ప్రతిపక్ష పార్టీలపై ఆగ్రహానికి వస్తున్నారని తెలిపారు. ఎవరు ఏమన్నా పాదయాత్ర కొనసాగిస్తామన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుడూ ప్రజలకు అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, ఆంజనేయులుయాదవ్, రాజు, శేఖర్ చాంద్‌బాయ్, మనీషా, విష్ణు, సందీప్‌గౌడ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంపై మాక్‌డ్రిల్

కేపీహెచ్‌బీకాలనీ: తెలంగాణ రాష్ట్ర అగ్నిమాపక, అత్యవస సేవల శాఖ నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా కూకట్‌పల్లి అగ్నిమాపక శాఖ కేంద్రం ఏడీఎఫ్ఓ వై.సైదులు ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నం.1లోని ఉద్భవ ఆసుపత్రిలో మాక్‌డ్రిల్ ఆదివారం నిర్వహించారు. మాక్‌డ్రిల్‌లో భాగంగా హాస్పిటల్‌లో అగ్నిప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు గురించి వివరించారు. హాస్పిటల్‌లో ఉన్న అగ్నిమాపక పరికరాలను పరిశీలించి వాటిని ఉయోగించే విధానాన్ని వివరించారు. ఆసుపత్రి సిబ్బంది అగ్నిప్రమాదం సంభవించినప్పుడు ఆసుపత్రిలోని రోగులను అప్రమత్తం చేసే విధానం, ప్రమాదంలో గాయపడిన వారిని రక్షించే మార్గాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నవీన్‌రెడ్డి, వంశీకృష్ణ, నవాజ్ రెడ్డి, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీకాలనీ నాల్గో ఫేజ్ ఫ్లైఓవర్ పక్కన బీజేపీ సీనియర్ నాయకుడు ఎస్. ప్రీతం రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. అనంతరం బాటసారులకు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ మగ్దూం, వాసుదేవరెడ్డి, పవన్‌కుమార్, రాజిరెడ్డి, రవినాథ్, వరలక్ష్మి, సులోచన, మహేందర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు

ఓల్డ్ బోయిన్‌పల్లి: రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందనడానికి ఇతర పార్టీల నాయకులు బీజేపీలో చేరడమే సాంకేతమని మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఓల్డ్ బోయిన్‌పల్లిలోని జిల్లా బీజేపీ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులు బీజేపీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంతోష్‌గౌడ్, నాయకులు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు, జిల్లా కార్యదర్శి పుప్పుపటేల్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు తిరుపతి, జిల్లా ఆఫీస్ ఇన్‌చార్జ్ రవికుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీలో చేరిన వారితో పన్నాల హరీష్‌రెడ్డి, నాయకులు

బస్సు ఎక్కడుందో ఇట్టే తెలుసుకోవచ్చు..



దానికి చేయాల్సిందల్లా టీఎస్‌ఆర్టీసీ బస్‌ట్రాకింగ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడమే..

మూసాపేట: ఆర్టీసీ బస్సు కోసం బస్‌స్టాప్‌లో గంటల తరబడి వేచి ఉన్నా సమయానికి ఒక్క బస్సు రాదు. తాము వెళ్లాల్సిన రూట్ బస్సు కాకుండా వేరే రూట్ బస్సుల్లో ఒకేసారి మూడు నాలుగు బస్సులు వచ్చి వెళ్తుటాయి. బస్సులు ఎంతకీ రాకపోవటంతో ఎవరిని సంప్రదించాలో తెలియక నిరీక్షించి చివరికి ఆటోలో వెళ్లాల్సిన పరిస్థితి ఉంటుంది. అసలు బస్సు ఎప్పుడు వస్తుందో... ఆ బస్సు ఎక్కడ ఉందో తెలుసుకోవాలని ప్రతి ప్రయాణికుడికి ఉంటుంది. అలా తెలిసినప్పుడు బస్‌స్టాప్‌లో బస్సు కోసం వేచి ఉండవచ్చు. ఇలా ప్రతి ప్రయాణికుడి సమస్యను తెలుసుకున్న ఆర్టీసీ సంస్థ సరికొత్త మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. గూగుల్ ప్లే స్టోర్‌లో టీఎస్‌ఆర్టీసీ బస్ ట్రాకింగ్ పేరుతో యాప్‌ను ప్రతి మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకుంటే బస్సు ఎక్కడ ఉన్నదో ట్రాకింగ్ చేసుకోవచ్చు. ఆర్టీసీ బస్సుల్లో డ్రైవర్ సీటు వెనకాల క్యూ ఆర్ కోడ్‌స్కాన్‌ను అతికించారు. గూగుల్ స్కాన్ ద్వారా క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉంది. అంతేకాకుండా అధికారిక వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టీఎస్‌ఆర్టీసీ.తెలంగాణ.జీఓవీ.ఇన్‌లో కూడా చేసుకోవచ్చు.

- ప్రయాణికులు కొత్త ప్రాంతనికి వెళ్లి అక్కడ బస్ షెల్టర్, బస్‌స్టాప్ ఎక్కడ ఉందో.. ఎంత దూరంలో ఉందో కూడా గూగుల్ మ్యాప్‌తో సహా తెలుసుకోవడానికి ఈ యాప్ ఉపయోగపడుతుంది. కొత్త ప్రాంతంలోకి వెళ్లి బస్ షెల్టర్ ఎక్కడ ఉంది అని అడిగే అవసరం ఉండదు.
- కూకట్‌పల్లి బస్‌షెల్టర్‌లో నిలబడి లింగంపల్లికి వెళ్లేందుకు బస్సు కోసం నిరీక్షిస్తున్నప్పుడు ఆ బస్సు ఎంత సమయంలో వస్తుందో తెలుసుకోవచ్చు. సిటీతో పాటు జిల్లా సరీస్సుల సమాచారం కూడా ఉంటుంది. ఒకవేళ బుక్ చేసుకున్న బస్ ఎక్కడ ఉందో తెలుసుకోవాలంటే బస్సు నంబర్ సెర్చ్ చేస్తే ఆ బస్సు ఏ డిపోకు సంబంధించినది. ఎక్కడ ఉన్నది.? ఎక్కడికి వెళుతుంది.? ఎంత సమయం పడుతుంది.? బస్సు డ్రైవర్ పేరు ఏమిటి.? ఈ విధంగా అన్ని వివరాలు పొందుపర్చబడి ఉన్నాయి.
- ఆర్టీసీ బస్సుకు ప్రమాదం జరిగినా, బస్సులో ఉన్న ప్రయాణికుడికి అత్యవసర వైద్యం కావాల్సి వస్తే మొబైల్ యాప్‌లోనే యాక్సిడెంట్ వివరాలు పొందుపరిస్తే వెంటనే అంబులెన్స్, పోలీసులకి, ఆర్టీసీ అధికారులకు సమాచారం వెళ్తుంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళల రక్షణకు కూడా ఈ యాప్‌ను ఉపయోగించుకోవచ్చు.
- అంతేకాకుండా కండక్టర్, డ్రైవర్లు ప్రయాణికులపై చూపే ప్రవర్తన, డ్రైవింగ్ విధానంపై కూడా ఫిర్యాదు, అభిప్రాయాలు వ్యక్తం చేయవచ్చు. బస్సు బ్రేక్ డౌన్ అయినా కూడా సమాచారం అందించవచ్చు.



టీఎస్ ఆర్టీసీ బస్సులో డ్రైవర్ వెనుక అంటించిన క్యూ ఆర్ కోడ్

అవగాహన కల్పిస్తాం..



మొబైల్ యాప్ టీఎస్‌ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రతి ప్రయాణికుడు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని బస్సుల ట్రాకింగ్ సులువుగా తెలుసుకోవచ్చు. ఇప్పటికే ప్రతి బస్సులో క్యూఆర్ కోడ్ స్కాన్‌ను ఏర్పాటు చేశాం. బస్ షెల్టర్ల వద్ద ప్రయాణికులకు అవగాహన కల్పిస్తాం.

– మహ్మద్ ఇస్సాక్, కూకట్‌పల్లి డీఎం

సేకరించిన విరాళాలు బహిర్గతం చేయాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కె. గోపాల్ తదితరులు

మోతీనగర్: మూసాపేట డివిజన్ కబీర్‌నగర్‌లో సుమారు ఏడు దశాబ్దాల క్రితం నిర్మించిన హనుమాన్ దేవాలయాన్ని పునర్నిర్మాణం పేరుతో రమేష్ అయ్యంగార్‌తో పాటు మరికొందరు సేకరించిన విరాళాలను పక్కదారి పట్టిస్తున్నారని కబీర్‌నగర్ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు కె. గోపాల్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొమ్మిది సంవత్సరాల క్రితం ఉన్నటువంటి ఆలయాన్ని పునర్నిర్మాణం పేరిట తొలగించి ఇంతకాలంగా పూర్తి చేయకుండా భక్తులకు అసౌకర్యం కల్పిస్తున్నారని విమర్శించారు. ఆలయ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయటంతో పాటు సేకరించిన విరాళాలు, దానికి సంబంధించిన ఖర్చులకు బహిరంగంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని పోలీసులు, ఎమ్మెల్యే కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లామన్నారు. విలేకరుల సమావేశంలో చిట్టబోయిన నర్సింగ్‌రావు ముదిరాజ్, జీటీఎస్ ఆలయ చైర్మన్ చిన్న రమేష్, నాయకులు వీరస్వామి, శ్యామల, గంట శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్, ఎ.బస్వరాజ్, మనోజ్‌కుమార్ దూబే, శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంగా ఉండాలంటే యోగా సాధన చేయాలి

మూసాపేట: ఆల్విన్‌కాలనీలోని ఎంఎల్ఎస్ గార్డెన్స్‌లో ఆదివారం నిర్మల సాధన జ్యోతి మందిర్ ఎనిమిదో వార్షికోత్సవం నిర్వహించారు. చిన్నారులు పలు యోగాసనాలు వేసి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యోగా గురూజీ నరేంద్ర బంధూజీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యోగా ద్వారా దీర్ఘకాలిక రోగాలను నివారించుకోవచ్చని తెలిపారు. ప్రస్తుతం జీవన విధానం, జరుగుతున్న మార్పులకు, ఉరుకుల పరుగుల జీవితంలో మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజు ఒక గంటైనా యోగా చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు చంద్రశేఖర్, సాధకులు, తదితరులు పాల్గొన్నారు.



యోగాసనాలు వేస్తున్న చిన్నారులు



రంజాన్ తోఫాల పంపిణీ



కానుకను అందజేస్తున్న మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్



తోఫాలను అందజేస్తున్న కార్పొరేటర్ సబిహా బేగం

మూసాపేట: రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ అందించిన రంజాన్ కానుకలను కూకట్‌పల్లి మ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో ఆదివారం మూసాపేట డివిజన్ జనతానగర్‌లోని మసీదులో ముస్లింలకు మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిల్లా గొపాల్, తుకారం, విష్ణు, రాజు, జైరాజు, రాము, అరుణ్, నర్సింగ్, సత్యనారాయణ గౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మోతీనగర్‌లో...

రంజాన్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు అందజేసిన రంజాన్ తోఫాలను ఆదివారం అజీజ్‌నగర్, మెహరాజ్‌నగర్‌లలో కార్పొరేటర్ సబిహా బేగం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమల్, మొయిజ్, ఇస్మాయిల్, మనమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో...

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ చేతుల మీదుగా ఆల్విన్‌కాలనీ డికార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ఆదివారం ముస్లింలకు కానుకలను అందజేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, నాయకులు షౌకత్ ఆలీ మున్నా, రహమాన్, వాసుదేవరావు, నరేందర్‌రెడ్డి, కైసర్, షబ్బీర్, ఇస్మాయిల్, సుల్తాన్, మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం



సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ శ్రీనివాసరావు

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని సాయి ప్రశాంత్‌నగర్, శ్రీనివాసకాలనీ, నాగార్జున హోమ్స్, నందమూరి నగర్‌లలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ హైదర్‌నగర్ డివిజన్‌లో 88 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవటం శుభ పరిణామమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిశానిర్దేశంలో అభివృద్ధి పనులు పూర్తి స్థాయిలో చేపడుతున్నామని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్‌లలో అభివృద్ధి పనులు ముమ్మరంగా పూర్తి చేసి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెడతామన్నారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు.

- కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు మాట్లాడుతూ.. హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు పక్కాగా పూర్తి చేస్తామని, మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చేస్తా ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. డివిజన్‌లో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ గోవర్ధన్, ఏఈ రాజీవ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, డివిజన్ గౌరవ అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్, సీనియర్ నాయకులు అష్రఫ్, నక్క శ్రీను, నవీన్, సుబ్బారావు, వెంకటరత్న కుమార్, మహిళా నాయకురాళ్లు ప్రమీల, విమల, స్వప్న, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

తొలి తెలుగు నాటకకర్త కందుకూరి వీరేశలింగం

కేపీహెచ్‌బీకాలనీ: మహానుభావుల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో కట్టావారి సేవా కేంద్రంలో ఆదివారం కందుకూరి వీరేశలింగం పంతులు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన జయంతిని తెలుగు నాటకరంగ దినోత్సవంగా జరుపుకుంటామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలుగు నాటక రంగ కళాకారులు సాతులూరి వెంకటేశ్వర్లును శాలువాతో ఘనంగా సత్కరించారు. కమిటీ అధ్యక్షుడు కట్టా నరసింగరావు మాట్లాడుతూ.. నాటక రంగ కళాకారులైన వెంకటేశ్వర్లు బ్రహ్మంగారి నాటకంలో సిద్దయ్యగా నటించటంతో పాటు మరిన్ని గొప్ప పాత్రలు పోషించారన్నారు. తెలుగు జాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి నవయుగ వైతాళికుడు, సాహితీవేత్త, తొలి తెలుగు నాటకకర్త కందుకూరి వీరేశలింగం పంతులు అని కొనియాడారు. కార్యక్రమంలో కొండూరు నారాయణ రాజు, కంచర్ల వెంకట శ్రీనివాసరావు, మోర్ల రామకృష్ణ, ఎలమంచిలి వెంకట సుబ్రహ్మణ్యేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



నాటక రంగ కళాకారుడు వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న కట్టా నరసింగరావు

ఐఎన్‌టీఎస్ఓ ఒలింపియాడ్‌లో సత్తాచాటిన విద్యార్థులు



మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా ల్యాప్‌ట్యాప్, ట్యాబ్‌లు అందుకున్న శ్రీ చైతన్య విద్యార్థులు

కేపీహెచ్‌బీకాలనీ: కూకట్‌పల్లిలోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ఐఎన్‌టీఎస్ఓ ఒలింపియాడ్‌లో అత్యున్నత స్థాయి విజయాన్ని అందించారు. 3 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు దేశ వ్యాప్తంగా నిర్వహించిన ఐఎన్‌టీఎస్ఓ ఒలింపియాడ్ పరీక్షలో చైతన్య స్కూల్ విద్యార్థులు విజయాన్ని సాధించారు.

- అమీర్‌పేట, కూకట్‌పల్లిజోన్ల నుంచి 5 మంది శ్రీ చైతన్య విద్యార్థులు గ్రాండ్ ప్రైజ్‌గా లాప్‌టాప్‌లను బహుమతులు పొందారు. 15 మంది ట్యాబ్‌లను, 110 మంది టాప్ 5 ర్యాంకులను 1979 మంది మెరిట్ సర్టిఫికెట్లను సాధించారని శ్రీచైతన్య స్కూల్ ఏజీఎం శివరామకృష్ణ తెలిపారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులందరికి ఆదివారం తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.
- ఈ సందర్భంగా ఏజీఎం శివరామకృష్ణ మాట్లాడుతూ.. ఒలింపియాడ్‌లో 61 శాతం శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యార్థులు కైవసం చేసుకోవటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అనిత, ఏఓ పద్మజ, అకడమిక్ కోఆర్డినేటర్‌లు, ఎగ్జిక్యూటివ్ డీన్స్, జోనల్ డీన్స్, ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



ఈనాడు కాలనీలో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కార్పొరేటర్లు, ఇన్‌స్పెక్టర్

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఈనాడు కాలనీలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆదివారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు మాధవరం రోజాదేవి రంగారావు, నార్నే శ్రీనివాసరావు, కూకట్‌పల్లి సీఐ నర్సింగరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రూ.4 లక్షలతో 28 సీసీ కెమెరాల ఏర్పాటుకు ఈనాడు కాలనీవాసులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇతర బస్తీ, కాలనీ వాసులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. కాలనీలో ప్రశాంత వాతావరణం ఏర్పర్చుకున్నారన్నారు. రక్షణ, భద్రతే ధ్యేయంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అవసరమైతే అదనపు కెమెరాల కోసం నా వంతు ఆర్థిక సహాయం అందజేస్తానన్నారు.

- శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు ఎంతగానో కృషి చేస్తున్నారని, సీసీ కెమెరాల ఏర్పాటుకై కాలనీ వాసులకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. అన్ని కాలనీ వాసులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. దొంగతనాలు, రక్షణ, దొంగతనాల నివారణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కీలక సమయంలో సాక్ష్యంగా ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. వివేకానందనగర్ డివిజన్‌లో అన్ని రకాల మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తానని, రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బీఆర్ఎస్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, నాయకులు పెద్ద భాస్కర్‌రావు, నాయినేని చంద్రకాంతరావు, ఈనాడు కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ భుజంగరావు, ట్రెజరర్ శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఒరాఫో జ్యువెల్స్ ప్రారంభం



కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీకాలనీలోని ఫోరంమాల్ దగ్గర గణేష్ ప్లాజాలో ఒరాఫో జ్యువెల్స్ నూతన షోరూంను ఆదివారం బలగం ఫేం ప్రియదర్శి, కావ్య కళ్యాణ్‌రామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... ఇది హైదరాబాద్‌లో నాల్గో షోరూం అని తెలిపారు. తమ షోరూంలో స్వచ్ఛమైన ఆభరనాలు అందిస్తున్నట్లు తెలిపారు. యువతరం అభిరుచులకు తగిన 92.5 విలువైన వెండి ఆభరణాలను ఒరాఫో జ్యువెల్స్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. విలువైన ఆభరణాల ఉత్పత్తులను విస్తృత శ్రేణుల్లో ఖాతాదారులకు అందుబాటులో ఉంచాలనేది తమ లక్ష్యమన్నారు. ఎక్కువ మంది వెండి ఆభరణాల పట్ల మోజు చూపుతున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజలను సంతృప్తి పరచ్చే విధంగా వెండి ఆభరణాలను, వెండి ఉత్పత్తులను అందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు.

రెడ్ బకెట్ బిర్యానీ స్టోర్



ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ దుబాయిగేట్ బస్టాప్‌లో చాడ రవీందర్‌రెడ్డి, చాడ వెంకట్‌రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన రెడ్ బకెట్ బిర్యానీ స్టోర్‌ను ఆదివారం మంత్రి చామకూర మల్లారెడ్డి ప్రారంభించారు. – ఓల్డ్ బోయిన్‌పల్లి

బీటెక్ బాబూ స్పైసీ హౌజ్

పాపారాయుడునగర్‌లో బీటెక్ బాబూ స్పైసీ హౌజ్ పేరుతో ఓ రెస్టారెంట్‌ను ఏర్పాటు చేశారు. కరోనాలో తమకు వచ్చిన ఆలోచనే ఈ రెస్టారెంట్ పెట్టడానికి కారణమని నిర్వాహకులు శ్రీకాంత్‌రెడ్డి, బాబురెడ్డి, సుధీర్‌రెడ్డి తెలిపారు.

– ఆల్విన్‌కాలనీ





భారతీయ యోగా సంస్థాన్ స్థాపన దినోత్సవం

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీ 7వ- ఫేజ్‌లోని జీహెచ్ఎంసీ పార్కులో భారతీయ యోగా సంస్థాన్ 57వ స్థాపన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 225 ఔత్సాహికులు పాల్గొన్నారు. ప్రతి రోజు ఉచితంగా యోగా తరగతులను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేశ విదేశాల్లో 4వేల శిక్షణా కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా (మాజీ ప్రిన్సిపాల్ జెడ్‌ఆర్‌టీఐ) పాల్గొని మాట్లాడుతూ.. యోగా ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని అందిస్తుందన్నారు. బీవైఎస్ హైదరాబాద్ వెస్ట్ అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ.. ఆసనాలు వాటి ప్రాముఖ్యత, ప్రయోజనాల గురించి వివరించారు. కార్యక్రమంలో యదుకృష్ణ, డి.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.